
## శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యలయంశిక్షణలో గుర్తింపు తెచ్చుకుంటున్న చిన్నారులు

### వరల్డ్ రికార్డ్ గుర్తింపు పొందిన శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యలయం పెద్దపీట







**క్రైం కౌంటర్ ప్రతినిధి,** కూచిపూడి అనేది ఒక సాంప్రదాయమైన కల మన సంస్కృతి సాంప్రదాయాలకు ఒక గౌరవాన్ని తీసుకొచ్చేటువంటి కూచిపూడి కళను చిన్నారులకు నేర్పుతూ వారికి శిక్షణ ఇస్తూ శ్రీ విఙ్ఞేశ్వర కూచిపూడి నాట్యలయం ఆదర్శంగా నిలుస్తుంది. ప్రకాశం జిల్లా ఒంగోలు, కనిగిరి పట్టణాల్లో నాట్య గురువు కే లక్ష్మ ఆధ్వర్యంలో చిన్నారులు కూచిపూడి శిక్షణ నేర్చుకుంటున్నారు. ఆదర్శవంతంగా చిన్నారులకు బోధిస్తూ చిన్నారుల్లో ఉండే సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నారు. నాట్య గురువు కే లక్ష్మ ఆధ్వర్యంలో చిన్నారులు చూపిస్తున్న ప్రతిభ ప్రశంసనీయమని చెప్పవచ్చు అసలు కూచిపూడి లో మేలుకువ తెలియనిచిన్నారులు సమర్ధవంతంగా శిక్షణ పొందుతున్నారు వారికి నాట్యంతో పాటు శ్లోకాలు వాటి భావాలు కూడా వివరిస్తూ చిన్నారుల్లో ఉండే సజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేయడం జరుగుతుంది. చిన్నారులకు బాల్యం నుండి కూచిపూడి విద్యను నేర్పించడం ద్వారా వారిలో క్రమశిక్షణ నైతిక విలువలు పెరుగుతాయని నాట్య గురువు. కె. లక్ష్మ తెలిపారు. కూచిపూడి నేర్చుకోవాలని ఆసక్తి కలిగిన చిన్నారులు 7780698718 నెంబర్ను సంప్రదించాలని కోరారు. కూచిపూడి లాంటి ఒక సాంప్రదాయమైన కళలను నేర్పటం ద్వారా చిన్నారులలో సుజనాత్మకత పెరుగుతుంది హెూప్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్ పారామౌంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అలాగే నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లాంటి సంస్థలు శ్రీ విఙ్ఞేశ్వర కూచిపూడినాట్యాలయమును గుర్తించి మరో రికార్డు సర్టిఫికెట్లు అందజేశారు. అంతేగాక పలువురు అధికారులు శ్రీ విఙ్ఞేశ్వర కూచిపూడి నాట్యం లోని చిన్నారులు చేస్తున్న నాట్య ప్రదర్శనకు హాజరై ప్రశంసలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో సైతం కూచిపూడి లాంటి కలలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను సాంప్రదాయానికి ఉ ట్టిపడే విధంగా కూచిపూడి శిక్షణ నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సంక్రాంతి సంబరాలకు హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** గుంటూరులోని మలినేని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలకు ముఖ్య అతిథి మాజీ ఉ పరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గురువారం హాజరయ్యారు. ఈ వేడుకలను ప్రారంభించి తనదైన శైలిలో ప్రాసలతో విద్యార్థులను ఉ ర్రూతలూగించి, ఉత్సాహభరిత ప్రసంగంను సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మలినేని గ్రూప్స్ (కళాశాలల) చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళు ళ్ళ, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ స్మారక ఆటల పోటీల కరపత్ర ఆవిష్కరించిన.. సి ఐ మాకినేని శ్రీనివాసరావు



**పామూరు, జనవరి 8, క్రైం కౌంటర్** పామూరు మండలం నర్రామారెళ్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్టీఆర్ స్మారక ఆటల పోటీలు కరపత్రాలను పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మాకినేని శ్రీనివాస రావు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి చెంచురామయ్య( ప్రముఖ వ్యాపారవేత్త), టిఎన్ఎస్ వి మాజీ జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు, గుంటుపల్లి చెంచురామయ్య ఫైనాన్స్ పామూరు, ఉప్పు మనోహర(క్లస్టర్ ఇంచార్జ్) తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులను అధికధరలకు అమ్మితే కఠిన చర్యలు.. ఇన్చార్జి ఏవో సిహెచ్ దుర్గ



**లింగ సముద్రం క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** మండలంలో చిన్న పవని , పెదపవని గ్రామాల పరిధి లోని ఎరువులు విత్తనాల దుకాణాలను ఇన్చార్జి మండల వ్యవ సాయ అధికారిణి సిహెచ్ దుర్గ ఆకస్మిక తనిఖీ శుక్రవారం చేశారు. ఎరువుల వ్యాపారులుయూరియా అధిక ధరకు అమ్మినా , కృత్రిమ కొరత సృష్టించిన తగిన శాఖ పరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమకి కావలసిన ఎరువులు మండలంలోని లైసెన్స్ డీలర్ల వద్ద నిర్ణీత ధరకే ఎరువులను కొనుగోలు చేసి రసీదు ను పొందవలనని సూచించారు. రైతులకు కావలసిన ఎరువులు తమ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్రం,సొసైటీ ద్వారా తెప్పించి ఇవ్వబడుతుందని తెలియజేసారు.

## ఉగ్రకు శుభాకాంక్షలు పోకూరి రాంబాబు



**కందుకూరు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమించబడిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిను కనిగిరి లో ఆయన నివాసంలో ఏపీ ఈడబ్ల్యూ ఐడీసీ డైరెక్టర్ పోకూరి రాంబాబు కలిసి శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఈడబ్ల్యుఐడీసీ డైరెక్టర్ గా నియమించబడ్డానని తెలుసుకున్న ఎమ్మెల్యే ఉగ్ర రాంబాబుకు శుభాకాంక్షలను తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి కార్పొరేషన్ ద్వారా జరుగుతున్న కొన్ని పనుల గురించి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చర్చించారు.

## కావలి అభివృద్ధిపై మంత్రి ఎన్.ఎండీ.ఫరూక్

### కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి,** నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి కావలి శాసనసభ్యులు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..గారు ఈరోజు అమరావతిలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ, సంక్షమ శాఖ, నెల్లూరు జిల్లా ఇంచార్జి మంత్రి, ఎన్.ఎండీ.ఫరూక్ ను గురువారంమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పలు అంశాలను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు.కావలి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులు, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు ఉపయోగపడే పథకాల అమలు వంటి అంశాలపై ఎమ్మెల్యే మంత్రి పరూఖ్ తో విస్తృతంగా చర్చించారు. కావలి అభివృద్ధికి ప్రభుత్వం నుండి అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎండీ.ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ,కావలి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కావలి ప్రజలకు మేలు చేసే ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి ప్రభుత్వ సహకారం అందుతుందని తెలిపారు.

## కలవళ్ళ గ్రామం లో మెడికల్ క్యాంప్



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కలవళ్ళ సచివాలయంలో కలవళ్ళ గ్రామంలో పిహెచ్ సి డాక్టర్ ఎస్.శివప్ప ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు గురువారం జరిగిశీది.అనంతరం పారిశుధ్యం పైన మండల ఎంపీడీవో శంకర్రావు ఆధ్వర్యంలో శానిటేషన్,వాటర్ టెస్టింగ్ పరిశీలించారు. ఈ ఈ కార్యక్రమంలోసూపర్వైజర్ కె పద్మావతి జ్వరాలు,పరిసరాల పారిశుధ్య ఆరోగ్య సిబ్బంది ఎయన్ యం,ఎంపీహెచ ఆశా కార్యకర్తలు కలవళ్ళ గ్రామంలో ఇంటింటికి,తిరిగి ఫీవర్ సర్వే,నిర్వహించి డాక్టర్ సమక్షంలో మెడికల్ క్యాంపు 55 గురు వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంపీడీవో పంచాయతీ సెక్రటరీ,మహిళా పోలీస్ ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రులు ఆనం, గొట్టిపాటి లను కలిసిన ఒంగోలు ఎంపీ మాగుంట



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి దేవాదాయ శాఖా మాత్యులు ఆనం రామనారాయణరెడ్డిను రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి గురువారం శుభాకాంక్షలను తెలియజేశారు.

## కాంట్రాక్టర్ తూము వెంకటకృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

### బిక్షటకులకు దుప్పట్లు పంపిణీ
### రోడ్డు మరమ్మతు కార్మికులకు అన్నదానం
### మహిళలకు (దిరిసవంచ, రోడ్డు కార్మికులు) 60 చీరలు పంపిణీ

**కనిగిరి/పామూరు, జనవరి 8, క్రైం కౌంటర్** కనిగిరి ప్రముఖ కాంట్రాక్టర్ తూము వెంకటకృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ముందుగా కనిగిరి పట్టణంలోని శిరిడి సాయిబాబా దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడ బిక్షటకులకు దుప్పట్లు పంపిణీ చేశారు అనంతరం ఆర్ అండ్ బి రోడ్డు రిపేర్ వర్క్లను చేస్తున్న కార్మికులకు మధ్యాహ్న భోజనం మహిళలకు చీరలు పంపిణీ చేశారు అదేవిధంగా కనిగిరి మండలం పరిధిలోని గిరిసవంచ గ్రామంలో ఆయన జన్మదినం సందర్భంగా 50 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జున రావు మాట్లాడుతూ కాంట్రాక్టర్ తూము వెంకటకృష్ణారెడ్డి నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తుంటారని అన్నారు కనిగిరి పరిధిలోని వికలాంగులకు సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పుడు వారి పాత్ర ఆ సేవా కార్యక్రమంలో తప్పనిసరిగా ఉంటుందని అన్నారు, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోన దానయ్య మాట్లాడుతూ తూము వెంకటకృష్ణారెడ్డి నిరంతరం ప్రజా సేవ కోసం పరితపించే మంచి మనస్తత్వం ఉన్న వ్యక్తిని అలాంటి వ్యక్తికి భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వారు ఇలా మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఉండాలని ఆకాంక్షస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కార్మికులు నాయకులు పాల్గొన్నారు

## రూ.4 వేల కోట్లతో జీవీఎంసీ బడ్జెట్

### అంతకు రెట్టింపు ఖర్చు చేసేలా తయారీ
### 12న స్టాండింగ్ కమిటీ ముందుకు ముసాయిదా

**విశాఖపట్నం, జనవరి 8** మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) అధికారులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.నాలుగు వేల కోట్లతో బడ్జెట్ను రూపొందించారు. దీనిపై చర్చించేందుకు మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ ఈనెల 12న సమావేశం కానున్నది. బడ్జెట్ ముసాయిదా జీవీఎంసీ ఆదాయ, వ్యయాలకు దగ్గరగా ఉండేలా రూపొందించాలని, ఎక్కువ అంచనాలను చేర్చి భారీ బడ్జెట్ను తయారుచేయడం సరికాదని ఫైనాన్స్ విభాగం అధికారులకు కమిషనర్ కేతన్గార్గ్ సూచించారు. దీంతో అధికారులు జీవీఎంసీకి వార్షిక ఆదాయం అన్ని మార్గాల ద్వారా రూ.1,500 కోట్లు వరకు వస్తుంది కాబట్టి, రూ.మూడు వేల కోట్లు ఖర్చుపెట్టేలా బడ్జెట్ ముసాయిదాను తయారుచేశారు. అదే సమయంలో బడ్జెట్ను తక్కువగా చూపించడం వల్ల భవిష్యత్తులో వివిధ హెడ్లకు కేటాయింపులు, రుణాలు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు పొందేందుకు ఇబ్బందిగా మారుతుందని కమిషనర్కు అధికారులు వివరించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశం ఉన్న గ్రాంట్లు, పథకాలను గుర్తించి ఆ మేరకు బడ్జెట్లో చేర్చాలని కమిషనర్ చెప్పారు. జీవీఎంసీకి వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.రెండు వేల కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని, ఆ మొత్తానికి రెట్టింపు ఖర్చు చేసేందుకు అవకాశం ఉంటుందనే అంచనాలతో బడ్జెట్ ముసాయిదాను రూ.నాలుగు వేల కోట్ల అంచనాతో రూపొందించారు. దీనిని తుది మెరుగుల కోసం కమిషనర్కు పంపించారు. కమిషనర్ సంతృప్తి చెందితే ఈనెల 12న జరిగే స్టాండింగ్ కమిటీ ఆమోదానికి ముసాయిదాను పంపిస్తారు. ఒకవేళ మార్పులు, చేర్పులు సూచిస్తే, ఆ మేరకు చేసి స్టాండింగ్ కమిటీ ముందు పెడతారు. 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్తో పోల్చితే తాజా బడ్జెట్ దాదాపు రూ.600 కోట్లు తక్కువ కావడం విశేషం.

జిల్లా సమీక్ష సమావేశం శుక్రవారం ఉదయం ఇన్చార్జి మంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి అధ్యక్షతన కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరగనున్నది. తొమ్మిది అంశాలతో రూపొందించిన అజెండాపై సమావేశంలో చర్చించనున్నారు. వైద్య ఆరోగ్య, రెవెన్యూ, సంక్షమం, విద్య, పంచాయతీరాజ్, పౌర సరఫరాలు, గృహ నిర్మాణ శాఖలు, వీఎంఆర్డీఏ, జీవీఎంసీకు సంబంధించిన అంశాలను అజెండాలో చేర్చారు.సమావేశంలో తొలుత గతసారి చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యల గురించి చర్చించనున్నారు. ఆ తరువాత అజెండాలో పేర్కొన్న అంశాలపై చర్చ జరుగుతుంది. రెవెన్యూ శాఖ పరిధిలో స్థలాల క్రమబద్ధీకరణపై ప్రధానంగా చర్చ జరగనున్నది. క్రమబద్ధీకరణకు ప్రభుత్వం 2024లో జారీచేసిన జీవో గడువు 2025 డిసెంబరు నెలాఖరుతో ముగిసింది. మరోసారి గడువు పొడిగించాలని కోరుతూ సమావేశం తీర్మానించనున్నది. అలాగే జీవీఎంసీ, వీఎంఆర్డీ చేపడుతున్న ప్రాజెక్టులపై పలువురు శాసనసభ్యులు కొంత అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు సంస్థలు చేపడుతున్న పథకాలు వేగంగా పూర్తిచేసేలా అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. హౌసింగ్లో ప్రధానంగా టిడ్కో, హుద్హుద్ ఇళు అప్పగింత, బినామీ లబ్ధిదారులపై చర్యలు, శివారు ప్రాంతాల్లో పేదల కోసం నిర్మిస్తున్న ఇళ్ల పురోగతిపై చర్చ జరగనున్నది.


పూర్తి సమాచారంతో సిద్ధంకండి: కలెక్టర్ అభివృద్ధి, సంక్షమ పథకాల అమలుపై గత డీఆర్సీ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలపై కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ గురువారం సమీక్షించారు. అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం జిల్లా సమీక్ష సమావేశం జరగనున్నదని, అందువల్ల ఆయా శాఖలకు సంబంధించి పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. భూముల క్రమబద్ధీకరణ జీవో అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. వీఎంఆర్డీ, జీవీఎంసీ, రెవెన్యూ శాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమలవుతున్న పథకాల తాజా స్థితిగతులపై సమీక్షించారు. సమీక్షలో జేసీ కె.మయూర్ అశోక్, ఆర్డీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.నగరంలో గడచిన రెండు రోజులుగా చలి గాలులు వీస్తున్నాయి. బంగాళాఖాతంలో ఉన్న తీవ్ర వాయుగుండం దిశగా గాలులు పయనించడంతో చలి తీవ్రత పెరిగింది. పగటిపూట కూడా ఎండ పెద్దగా లేకపోవడంతో చలి ప్రభావం కొనసాగుతోంది. శివారు ప్రాంతాలైన పెందుర్తి, మధురవాడ, కొమ్మాది, సింహాచలం, అడవివరం, దువ్వాడ, ఆరందపురం, పద్మనాభం వంటి ప్రాంతాల్లో చలికి ప్రజలు వణుకుతున్నారు. గురువారం పెందుర్తి సమీపాన గల అక్కిరెడ్డిపాలెంలో 12.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. పద్మనాభంలో 14.9, సింహాచలంలో 15.9, ఎయిర్పోర్టులో 16.4 డిగ్రీలు నమోదయ్యాయి. శుక్రవారం నగరం, పరిసరాల్లో చలి కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

## రాజు ముద్రతో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు..

## బొల్లా నరసింహారావు (టిడిపి మండల అధ్యక్షుడు)

### నూతన పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన.. పువ్వాడి వెంకటేశ్వర్లు, (టిడిపి మాజీ మండల అధ్యక్షుడు)
### కూటమి ప్రభుత్వం రైతు సంక్షమానికి పెద్దపీట.. మన్నం రమణయ్య ( కంబాలదిన్నె గ్రామ పార్టీ అధ్యక్షుడు)



**పామూరు, జనవరి 8, క్రైం కౌంటర్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యలను గుర్తించి, వ్యక్తుల ఫోటోలు కాకుండా రాజు ముద్రతో నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, కంబాలదిన్నె గ్రామసభ అధ్యక్షులు మన్నం రమణయ్య తెలిపారు.కంబాలదిన్నె గ్రామంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం గ్రామసభ అధ్యక్షులు మన్నం రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాసుదేవ రావు చేతుల మీదుగా రైతులకు కొత్త పాస్ బుక్ లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, భూ హక్కుల పరిరక్షణలో భాగంగా రాజు ముద్రతో అధికారికంగా పాసుబుక్కులు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అడుసుమల్లి ప్రభాకర్, గుంటుపల్లి శ్రీనివాసులు, వీఆర్వో దుద్దుకూరు శ్రీనివాసులు, సర్వేయర్ నాగరాజు, గ్రామ సెక్రటరీ ఖాదరబాష, అలాగే చుంచు కొండయ్య, గోళ్ల వీరబాబు, గోళ్ల భాస్కరరావు, ఏలూరు నరసింహారావు, మల్లెల శ్రీనివాసులు, యాదల చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.అదే సమయంలో గ్రామ సెక్రటరీ ఖాదరబాష ఆధ్వర్యంలో సంక్రాంతి స్వచ్ఛభారత్ కార్యక్రమం కూడా నిర్వహించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు.

## విద్యుత్ సమస్యలపై మంత్రి దృష్టికి!ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**కావలి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిని కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి అమరావతిలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నూతన విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆయన మంత్రిని కోరారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా ఉండాలంటే కొత్త సబ్స్టేషన్ అత్యవసరమని వివరించారు.విద్యుత్ సరఫరాలో తరచూ జరుగుతున్న అంతరాయాల వల్ల గృహ వినియోగదారులు, వ్యాపారులు, రైతులు తీవ్ర ఇబ్బందులనుఎదుర్కొంటున్నారని వివరించారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి విద్యుత్ మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ అంశాలపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి తక్షణమే స్పందిస్తూ, కావలి నియోజకవర్గానికి సంబంధించిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నూతన సబ్స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి తక్షణ చర్యలు తీసుకుంటామని, అవసరమైన ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడటమే ప్రభుత్వ



లక్ష్యమని మంత్రి తెలిపారు.

## టీడీపీని విజయపథంలో నడిపిద్దాం

### పార్టీ శ్రేణులకు చిత్తూరు పార్లమెంటు నూతన అధ్యక్ష, కార్యదర్శుల పిలుపు
### అట్టహాసంగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**క్రైం కౌంటర్ న్యూస్ :** చిత్తూరు సిటీ, జనవరి 8: టీడీపీని విజయపథంలో నడిపిద్దామని చిత్తూరు పార్లమెంటు నూతన అధ్యక్ష, కార్యదర్శులు షణ్ముగరెడ్డి, సునీల్కుమార్ చౌదరి పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు. చిత్తూరు, పూతలపట్టు, గంగాధరనెల్లూరు, పలమనేరు, నగరి, చంద్రగిరి, కుప్పం నియోజకవర్గాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పార్టీ కార్యాలయం కిక్కిరిసింది. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. ఇప్పుడు వచ్చిన పదవులు తమ భాధ్యతను మరింత పెంచాయని చెప్పారు. తమకీ అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్కు, సహకరించిన పార్లమెంటు పరిధిలోని ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సామాన్య కార్యకర్తలకు పెద్దపీట వేస్తుందనడానికి తామే నిదర్శనమని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ గెలిపించాలని సూచించారు. ప్రమాణ స్వీకారం తర్వాత నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు, నగరి, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, గాలి భానుప్రకాష్, కలికిరి మురళి మోహన్లతో కలిసి ఎంపీ సన్మానించారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా చైర్మన్ సురేష్ బాబు, చుడా చైర్పర్సన్ కఠారి హేమలత, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, గౌనివారి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, నాయకులు చంద్రప్రకాష్, కోదండయాదవ్ తదితరులు పాల్గొన్నారు. కాగా చంద్రగిరి, పలమనేరు, జీడీ నెల్లూరు ఎమ్మెల్యేలు పులివర్తి నాని, అమర్నాథరెడ్డి, థమస్, చిత్తూరు పార్లమెంటు పార్టీ మాజీ అధ్యక్షుడు సీఆర్ రాజన్ వివిధ కారణాలతో కార్యక్రమానికి హాజరు కాలేదు.

నూతన కమిటీ ఇలా.. అధ్యక్షుడు - షణ్ముగ రెడ్డి (నగరి), ప్రధాన కార్యదర్శి - వై.సునీల్ కుమార్ చౌదరి (పూతలపట్టు), ఉపాధ్యక్షులు - డి.దశరథవాసు (నగరి), సి.రామచంద్ర నాయుడు (పలమనేరు), ఆర్.నరసింహులు నాయుడు (పూతలపట్టు), యం.రవియాదవ్ (గంగాధరనెల్లూరు), కె.మైఖేల్ (చిత్తూరు), ఆర్.రమణారెడ్డి (చంద్రగిరి), నాగభూషణం రెడ్డి (కుప్పం), మంజులమ్మ (పలమనేరు), డి.ధనంజయులు నాయుడు (నగరి), కార్యనిర్వహక కార్యదర్శులు - ఎస్.అక్తర్ బాషా (చిత్తూరు), సుజాత (నగరి), ఎస్.సుబ్రహ్మణ్యం రెడ్డి (పలమనేరు), వేణుగోపాల్ (పూతలపట్టు), బి.అమ్ములు (చంద్రగిరి), నారాయణ (కుప్పం), టి.పూర్ణిమ (గంగాధరనెల్లూరు), కె.చెంగల్రాయరెడ్డి (గంగాధరనెల్లూరు), ఎ.మునార్ సాహెబ్ (చంద్రగిరి), అధికార ప్రతినిధులు - మునిభాస్కర్ రాజు (నగరి), టి.హేమగిరి (పూతలపట్టు), టి.మురళి మోహన్ (గంగాధరనెల్లూరు), బత్తిగౌడు (పలమనేరు), శశికర్ బాబు (చిత్తూరు), ఎం.వెంకటేష్ బాబు (చంద్రగిరి), పీసీ సాంబశివ (కుప్పం), బీఆర్.యుగంధర్ (నగరి), పులిచెర్ల మహేష్ (చంద్రగిరి), కార్యదర్శులుగా పి.రవి (పూతలపట్టు), సి.పరంధామ్ యాదవ్ (చంద్రగిరి), పద్మమ్మ (కుప్పం), టి.మంజు భారతి (నగరి), కె.ధరణి ప్రకాష్ (పూతలపట్టు) వి.జయలక్ష్మ (కుప్పం), ఎం.నాగిని (గంగాధరనెల్లూరు), ఎస్.పర్వీన్ (పలమనేరు), సి.విశ్వనా?థ్ (పలమనేరు), ట్రెజరర్ - పీసీ స్వామి (గంగాధరనెల్లూరు), కార్యాలయ కార్యదర్శి - ఎన్.మోహన్రాజ్ (చిత్తూరు), మీడియా కో-ఆర్డినేటర్ - కె.ఉదయ్ కుమార్ (చిత్తూరు), సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ - లత బాబునాయుడు (పూతలపట్టు).

# సినిమా



## తెలుగు బ్రాహ్మీన్ అయిన ఇంద్రజ.

నటి ఇంద్రజ గతంలో ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన ఇంటర్ ఫెయిత్ మ్యారేజ్, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. తాను ఒక తెలుగు బ్రాహ్మిణ్‌నని, ముస్లిం అయిన తన భర్తను పెళ్లి చేసుకోవడానికి గల కారణం గురించి అడిగిన ప్రశ్నకు, మనసు చూసి మాత్రం ఇది జరిగిందని.. ఒకరినొకరు ఇష్టపడ్డాక.. అర్థం చేసుకున్నాక పెళ్లి చేసుకున్నట్లు తెలిపారు. మతం చూసి, కులం చూసి పెళ్లి చేసుకోవడం జరగదని, తమ వేవ్‌లెంగ్త్ సరిపోవడంతోనే తాము పెళ్లి చేసుకున్నామని ఇంద్రజ స్పష్టం చేశారు. ఇంద్రజ, ఆమె భర్త ఆరు సంవత్సరాల పాటు స్నేహితులుగా ఉన్నారని తెలిపారు. కేవలం పరిచయం అయిన వెంటనే వివాహం చేసుకోలేదని, ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతే, జీవితంలో ఒకరికొకరు పూర్తి సపోర్ట్ సిస్టమ్‌గా ఉండగలరని నమ్మకం కుదిరిన తర్వాతే వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నామని ఆమె వివరించారు. ఇది ఇద్దరిలోనూ కలిగిందని, అలా ఒక రోజు చెన్నైలో వివాహం చేసుకున్నారని ఇంద్రజ చెప్పారు.ఇంద్రజ భర్త వృత్తిపరంగా రచయిత. యాడ్ ఫిల్మ్‌మేకర్‌గా పనిచేస్తారు. ఆయన యాడ్ ఫిల్మ్స్, సీరియల్స్‌లో నటించారు కూడా. ఇవి మాత్రమే కాకుండా వారికి కుటుంబ వ్యాపారం కూడా ఉంది. ఇంద్రజ వాళ్ల మామగారిది గవర్నమెంట్ ఎక్స్‌పోర్ట్స్ వ్యాపారం. సౌత్ ఈస్ట్ ఏషియన్ కంట్రీస్‌కు కార్గో సప్లై చేస్తుంటారు. తన సినిమాల ఎంపిక విషయంలో తన భర్త పాత్ర గురించి మాట్లాడుతూ, ఆయన మంచి రచయిత అని, ఏదైనా కథ ఉంటే చెబుతారని వెల్లడించారు. తాను చేసే సినిమాలు, పాత్రల గురించి అడిగితే ఆయన తన అభిప్రాయాన్ని తెలియజేస్తారని, “ఇది బాగుంటుందా, ఇది సూట్ అవుతుందా” అని అడిగితే మాత్రమే సలహా ఇస్తారని ఇంద్రజ పేర్కొన్నారు. కానీ “ఇది చెయ్యి, ఇది చేయకూడదు” అని మాత్రం ఎప్పుడూ చెప్పరని, తన పనిలో ఆయన అంతవరకు జోక్యం చేసుకోరని నటి ఇంద్రజ వివరించారు. వారి బంధం పరస్పర గౌరవం, మద్దతుపై ఆధారపడి ఉందని ఆమె మాటల్లో స్పష్టమైంది.





## ఈ సూపర్ ఫుడ్స్ తీసుకుంటే మీ కిడ్నీలకు ఢోకా ఉండదు!

మూత్రపిండాలు మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలు. అవి రక్తాన్ని శుద్ధి చేసి, శరీరంలోని ద్రవ సమతుల్యతను కాపాడుతాయి. మిశ్రమ విషాలను తొలగిస్తాయి. కానీ, మూత్రపిండాలు సరిగ్గా పని చేయకపోతే.. విషపదార్థాలు శరీరంలో ఎక్కువ కాలం మిగులుతాయి, ఇది ఆరోగ్యానికి ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాకు ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 674 మిలియన్ల మంది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నారు.

అయితే, ఎక్కువగా చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని సహజ ఆహార పదార్థాలు ప్రతిరోజూ తీసుకోవడం ద్వారా మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచవచ్చు. ఇవి వెంటనే డీటాక్సిఫికేషన్ చేయవు, కానీ నిత్యం తీసుకుంటే మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి.

వెల్లుల్లి వెల్లుల్లి ప్రత్యక్షంగా మూత్రపిండాలకు ఉపయోగపడకపోయినా పరోక్షంగా లాభదాయకంగా ఉంటుంది. ఇది శరీరంలో వాపును తగ్గిస్తుంది, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం తగ్గించడంలో కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది. పచ్చి లేదా తేలికగా కాల్చిన వెల్లుల్లిని ఉపయోగించడం ఉత్తమం.

ఆపిల్స్ ఆపిల్‌లోని ఫైబర్ పేగుల ద్వారా వ్యర్థాలను తొలగించి మూత్రపిండాలపై భారాన్ని తగ్గిస్తుంది. వీటిలోని పోషకాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో, మూత్రపిండాల చిన్న రక్తనాళాలను రక్షించడంలో సహాయపడతాయి. ఆపిల్ తొక్కతో తినడం ద్వారా అదనపు ప్రయోజనాలు లభిస్తాయి.

కొత్తిమీర శరీరం నుంచి అదనపు సోడియాన్ని తొలగించి మూత్ర ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. దీని వల్ల శరీరంలో ద్రవ సమతుల్యత కాపాడబడుతుంది, మూత్రపిండాల పనితీరు సులభమవుతుంది. విత్తనాలను రాత్రిపూట నానబెట్టి ఉదయం నీటితో త్రాగడం కూడా సహజమైన డీటాక్సిఫికేషన్ విధానం.

కాలీఫ్లవర్ పొటాషియం తక్కువగా ఉండటం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి తక్కువ అవుతుంది. అదే సమయంలో ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల మూత్రపిండాలు, కాలేయానికి మద్దతుగా పనిచేస్తాయి. సోరకాయ కూడా కిడ్నీల ఆరోగ్యానికి ఎంత అవసరమైన పోషకాలను అందిస్తుంది.

అందుకే, ప్రతిరోజూ ఈ సహజ ఆహారాలను ఆహారంలో చేర్చడం ద్వారా, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచి, శరీరంలో విషపదార్థాల సమతుల్యతను కాపాడవచ్చు.



## ఇంట్లోనే ఉంటుందని లైట్ తీసుకుంటారు..

మునగలో ఎన్నో పోషకాలతోపాటు.. ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. మునగ మొక్క, వేర్లు, మునక్కాయలు, ఆకులు, పువ్వులు అన్నీ పవర్‌ఫులే.. అందుకే.. వీటిని రెగ్యులర్ గా తీసుకుంటే.. ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా దాదాపు అన్ని సీజన్లలో లభించే.. మునగలో ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి.. మునగకాయ, మునగ ఆకులు.. దేనికదే ప్రసిద్ధి.. వీటిని సూప్ గా లేదా.. కూరగా, పప్పులో వేసుకుని తినవచ్చు.. ఇంకా జ్యూస్ గా కూడా తాగొచ్చు.. మునగాకులను ఆయుర్వేదం ప్రకారం.. తీసుకుంటే.. ఎన్నో సమస్యలను దూరం చేయొచ్చంటున్నారు నిపుణులు.. మునగ మొక్క దాని వేర్ల నుండి పువ్వుల వరకు ఔషధ గుణాలతో నిండిన మొక్క అని.. ఇది అనేక వ్యాధులను సులభంగా నయం చేయగలదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

మునగలో ఎన్నో పోషకాలు..

అయితే.. మునగ ఆకులను పోషకాల పవర్‌హౌస్ గాపిలుస్తారు. కేవలం 100 గ్రాముల మునగాకులలో నారింజ కంటే ఏడు రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఈ ఆకు ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో ఇది చూపిస్తుంది. మునగాకులలో మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్లు ఖ, జు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకులలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.. కేలరీలు ఉండవని పేర్కొంటున్నారు.

మునగ ప్రయోజనాలు..

టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతుంటే మునగ మొక్క వేర్లను నీటిలో మరిగించి తాగితే ఫలితాలు కనిపిస్తాయి.

తీవ్రమైన తలనొప్పి ఉంటే మునగాకులను బాగా నలిపి తలకు పట్టిస్తే తలనొప్పి క్రమంగా తగ్గిపోతుంది.

మునగ మొక్క వేరు ఆరోగ్యానికి చాలా మంచిది.. మీకు గొంతు నొప్పి ఉంటే, మీరు దాని వేళ్ళతో కషాయం తయారు చేసి, నొప్పి నుండి ఉపశమనం పొందడానికి పుక్కిలించవచ్చు. మీరు దాని ఆకులను నమలడం ద్వారా మీ చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. మీరు శారీరక బలహీనతతో బాధపడుతుంటే, ఈ మునగ మొక్క పువ్వులను నీటిలో మరిగించి త్రాగవచ్చు. ఇది ఆర్థరైటిస్ నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది మాత్రమే కాదు, ఈ మునగాకు శరీరం లోపల కాలేయం ఆరోగ్యాన్ని కాపాడుతుందని పేర్కొంటున్నారు.

## 7 వికెట్లు పడినా..

విజయ్ హజారే ట్రోఫీలో ఊహించని అద్భుతం జరిగింది. అసలు గెలుస్తుందన్న ఆశలే లేని స్థితి నుంచి ఒక బౌలర్ బ్యాట్ పట్టి వీరవిహారం చేస్తే ఎలా ఉంటుందో జమ్మూ కాశ్మీర్ ఆటగాడు ఆకిబ్ నబీ చూపించాడు. రాజ్‌కోట్ వేదికగా హైదరాబాద్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆకిబ్ నబీ అసాధ్యమైన విజయాన్ని సుసాధ్యం చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు.

ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 50 ఓవర్లలో 268 పరుగుల గౌరవప్రదమైన స్కోరు సాధించింది. జమ్మూ కాశ్మీర్ బౌలర్ ఆకిబ్ నబీ బౌలింగ్‌లోనూ మెరిశాడు. 10 ఓవర్లలో 56 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టి హైదరాబాద్‌ను కట్టడి చేశాడు. అయితే అసలైన మ్యాజిక్ ఇన్నింగ్స్ రెండో భాగంలో మొదలైంది. లక్ష్య చేధనలో జమ్మూ కాశ్మీర్ ఘోరంగా విఫలమైంది. కేవలం 90 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. హైదరాబాద్ విజయం ఖాయమనుకున్న తరుణంలో ఆకిబ్ నబీ బ్యాట్‌తో సునామీ సృష్టించాడు.

ఎనిమిదో నంబర్ బ్యాటర్‌గా వచ్చిన ఆకిబ్ నబీ.. బౌలర్ లా కాకుండా టాప్ ఆర్డర్ బ్యాటర్ లా రెచ్చిపోయాడు. కేవలం 82 బంతుల్లోనే 114 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 7 భారీ సిక్సర్లు ఉన్నాయి. ఆకిబ్ కు 9వ నంబర్ బ్యాటర్ వంశజ్ శర్మ (69 నాటౌట్) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి వికెట్ పడకుండా జాగ్రత్త పడుతూనే స్కోరు బోర్డును పరిగెత్తించారు. దీంతో 47.5 ఓవర్లలోనే 7 వికెట్లు కోల్పోయి జమ్మూ కాశ్మీర్ లక్ష్యన్ని చేరుకుంది.

ఆకిబ్ నబీకి ఇది లిస్ట్-ఏ కెరీర్‌లో తొలి సెంచరీ. గత 35 మ్యాచ్‌ల్లో కనీసం ఒక్క అర్థ సెంచరీ కూడా లేని ఈ ఆటగాడు, ఏకంగా సెంచరీతో జట్టును గెలిపించడం విశేషం. ఈ అద్భుత ప్రదర్శన ఐపీఎల్ ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌కు పెద్ద బూస్ట్ అని చెప్పాలి. ఇటీవల జరిగిన మెగా వేలంలో ఢిల్లీ టీమ్ ఇతనిని 8.4 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. తాను కేవలం బౌలర్ మాత్రమే కాదు, అవసరమైతే మ్యాచ్ ఫినిష్ చేయగల ఆల్ రౌండర్ అని ఆకిబ్ నేటి ఆటతో నిరూపించుకున్నాడు.



## హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ భార్య రేంజే వేరు.

టీమిండియా స్టార్ క్రికెటర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ సతీమణి రితికా సజ్దే వార్తల్లో నిలిచారు. ముంబైలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో ఆమె ఒక విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. దీని ధర వింటే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. రోహిత్ శర్మ ఐపీఎల్ జీతం కంటే కూడా ఈ ఇంటి ధర చాలా ఎక్కువగా ఉండటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

ముంబైలోని ప్రభాదేవి ప్రాంతంలో ఉన్న అత్యంత విలాసవంతమైన అహూజా టవర్స్?లో రితికా సజ్దే ఈ కొత్త అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. దీని మొత్తం ధర రూ.26.30 కోట్లు. కేవలం ఈ ఇంటి రిజిస్ట్రేషన్ కోసమే ఆమె భారీగా ఖర్చు చేశారు. డిసెంబర్ 12, 2025న జరిగిన ఈ లావాదేవీలో రూ.1.31 కోట్ల స్టాంప్ డ్యూటీ, రూ.30,000 రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించినట్లు సమాచారం. ఇది ఒక రెసిడెన్షియల్ బిల్డింగ్ అయినప్పటికీ, అక్కడ ఉండే సౌకర్యాలు మాత్రం ఫైవ్ స్టార్ హోటల్ రేంజ్‌లో ఉంటాయి.

రితికా కొన్న ఈ అపార్ట్‌మెంట్ వైశాల్యం సుమారు 2,760.40 చదరపు అడుగులు. ముంబై లాంటి నగరంలో ఇంత పెద్ద ఫ్లాట్ దొరకడం విశేషం. దీనితో పాటు మూడు కార్లను పార్క్ చేసుకునేందుకు ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించారు. ఈ ఆస్తిని ఆమె అజింక్య డివై పాటిల్, పూజా అజింక్య పాటిల్ నుంచి కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ప్రభాదేవి ప్రాంతం ముంబైలోని బిజినెస్ హబ్‌లకు, బాంద్రా-వర్లీ సీ లింక్‌కు అతి సమీపంలో ఉండటం వల్ల ఇక్కడ స్థిరాస్తి ధరలు ఆకాశాన్ని తాకుతుంటాయి.ఈ ఇంటి ధరను రోహిత్ శర్మ ఐపీఎల్ జీతంతో పోలుస్తూ నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్‌లో రోహిత్ శర్మ జీతం ఏడాదికి రూ.16 కోట్లు. కానీ రితికా కొన్న అపార్ట్‌మెంట్ ధర అంతకంటే మరో రూ.10 కోట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. రితికా కేవలం రోహిత్ భార్యగానే కాకుండా, స్పోర్ట్స్ మేనేజర్‌గా కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. గతంలో ఆమె కార్నర్‌స్టోన్ స్పోర్ట్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలో పని చేస్తూ పలువురు అగ్రశ్రేణి అథ్లెట్ల బ్రాండ్ ఎండార్స్‌మెంట్లను పర్యవేక్షించేవారు.

రితికా కొత్త ఇల్లు ఉన్న ప్రభాదేవి ఏరియా వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, సేనాపతి బాపట్ మార్గ్ వంటి ప్రధాన రహదారులకు అనుసంధానించబడి ఉంటుంది. ఇక్కడ నివసించే వారు సెలబ్రిటీలు, బడా పారిశ్రామికవేత్తలే ఉంటారు. రోహిత్ శర్మ, రితికా ఇప్పటికే ముంబైలో ఒక అద్భుతమైన నివాసంలో ఉంటున్నారు.. ఇప్పుడు ఈ కొత్త అపార్ట్‌మెంట్‌ను పెట్టుబడి కోసమా లేక నివాసం కోసమా కొనుగోలు చేశారనేది తెలియాల్సి ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com